Regd No H. 18

విడి ప్రతి 0–30 పై.

శుక్రవారం 24-7-70

కంటద్దాలు

డాక్టర్లు నిర్ణయించిన కంటద్దములు, ప్రేములు అనుభవముగల పనివారి చేత సరసమగు ధరలకు విక్రయించబడును.

టి. వి. యం. కృష్ణారావు, A. M. Inst. B.E.

శారదా రేడియో ఆప్టికల్స్.
(వేలుమొదలియార్ వస్త్రశాపు ప్రక్కన)
ట్రంకురోడ్డు – నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 29

నెల్లూరు శ్రీ లీలామహల్లో
24-7-70 శుక్రవారంనుండి

You only Live TWICE

జేమ్సుబాండ్ గూఢచారి చిత్రం.
కలర్.

# పరిషత్ అధ్యాయం ప్రారంభం!

## ఒక్కుమ్మడిగా ముఖ్యమంత్రిమీద ముట్టడి!

## సంజీవరెడ్డి ఎవరిని సూచిస్తాడు?

## నాయుడుగారు ఎవరిని బలపరుస్తాడు?

## బ్రహ్మానందరెడ్డి ఏమని ఆదేశిస్తాడు?

### ఏ ఒక వర్గానికీ స్వంతబలం లేదు!

### హైదరాబాదులో ఇంకా అనిర్ణయ పరిస్థితే!

సమితుల రచ్చ సమసిపోయింది; పరిషత్తు గొడవలు ప్రారంభమయ్యాయి. అయితే సమితుల గందరగోళం స్థానికమైనది; జి. ప. గొడవలు నెల్లూరు నుండి హైదరాబాదుకు బదిలీ అయ్యాయి. జి. ప. తో సంబంధమున్న ఒక్క పిట్ట జిల్లాలో లేదు; అందరూ హైదరాబాదు చేరుకొని వున్నారు. అభ్యర్థులు, వారిని బలపరచేవారు, సలహాదార్లు, సిఫారసుదార్లు, తమాషా చూచేవాళ్లు– ఒక్క రేమిటి, వందలసంఖ్యలో తరలిపోయినట్లున్నారు.

సమితుల ఎన్నిక స్థానిక బలాబలాల మీద ఆధారపడింది. ఎవరికి ఎక్కడ బలముంటే వాళ్ళు అక్కడ తేల్చుకునే అవకాశం వుండినది. అభ్యర్థుల నిర్ణయాలు, బలాబలాల సమీకరణలు అన్నీ ఇక్కడే. జి. ప. వ్యవహారం అట్లాకాదు. నెల్లూరుతో సంబంధంలేదు. అంతా హైదరాబాదులోనే. అధికారవర్గమైతే అభ్యర్థిత్వాన్ని ముఖ్యమంత్రిగారు నిర్ణయించాలి; అనధికారవర్గమైనా నిర్ణయం హైదరాబాదులోనే జరగాలి. అందువల్ల రాజకీయంగా నెల్లూరు ఈ వారంలో 'ముండమోసినట్లే' వుంది!

ముఖ్యమంత్రిగారిని ఒడి పేరు చెప్పించుకోడానికి కనీసం ముగ్గురైనా పడిగాపులు కాస్తున్నారు. ఇక అనధికార అభ్యర్థిత్వానికి ఇద్దరి ప్రయత్నమైనా వుంటుందని ఈ పరిశీలకుని వూహ. అంతే దాదాపు ఐదుమంది అభ్యర్థులు జి. ప. కు అధిపతులు కావాలని వువ్విళ్లూరుతున్నారు, తపస్సు చేస్తున్నారన్నమాట. ఈ ఐదుమందిలో ఒక యువకుని విషయంలో తపస్సు చేస్తున్నాడనడం భావ్యం కాదేమోననిపిస్తుంది. తాను ఛేర్మెన్ కావాలని అతనిలోవున్న అభిలాషకంటే, అతన్ని ఛేర్మెన్ చెయ్యాలనే కోర్కె ఇతరులలో ఎక్కువగా వుందేమోనని మా అభిప్రాయం. ఎట్లనయితేనేమి, ప్రయత్నాలు తీవ్రంగానే వున్నాయి.



"అప్పుడే తొందరేముంది?" అంటారేమో నాయుడుగారు!

జి. ప. ఛేర్మెన్ పదవికి అక్రమణ ద్వారా హక్కుదారైన శ్రీ చంద్రశేఖరరెడ్డి మంత్రి సంజీవరెడ్డిగారిలోకలిసి, సమితుల్లో పిల్లలు గుండానపడిన మరురోజే గాలిలో ఎగిరి హైదరాబాదులో వాలాడు. వార్తాపత్రికలద్వారా హక్కుదారుననుకుంటున్న శ్రీ



చంద్రశేఖరరెడ్డి



గోపాలకృష్ణారెడ్డి

ఆశలు, అనుమానాలు!

మేనమామ గోపాలకృష్ణారెడ్డి శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి సమేతంగా మరురోజు బయలుదేరిపోయాడు. సహజహక్కుదారుడు కాదగిన వాణ్ణనుకునే శ్రీ అనంతభక్తవత్సలురెడ్డి 'చినబాబు' 'బల్లమామ'ల తోటి ఆ మరురోజు ప్రయాణమైపోయాడు. ఆఖరుగా, క్రమానుగత పరిణామంలో ఛేర్మెన్ సీటును అలంకరించవలసినవాణ్ణనుకునే శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు; ఐదో అభ్యర్థిత్వ ప్రతిపాదకులు – అందరూ పోయారు. ఇక శాసనసభ్యులనుకునేవాళ్ళు తమ సమావేశాలకు ఎటూ పోనేపొయ్యారనుకోండి!

ముఖ్యమంత్రి నోటినుండి ఏ పేరొస్తుందా అనేది ఇది వ్రాస్తున్న సమయానికి ఎవరి వూహకు అందినట్లులేదు. పోయినవాళ్ళంతరూ బ్రహ్మానందరెడ్డిగారిని ఒక వరుస దర్శనం చేసికున్నారు; అసలు దర్శనానికి నిరీక్షిస్తున్నారు. ఈ విషయంలో ఇంకా దీర్ఘమైన చర్చలు జరిగినట్లులేదు; అందువల్ల నిర్ణయానికి అవకాశంలేదు..

ముఖ్యమంత్రి నిర్ణయం బలాబలాలను బట్టి వుంటుందా? తన అభిమానాలనుబట్టి వుంటుందా? లేక స్థానికమంత్రుల సలహాల మీద వుంటుందా? అనేది తేలవలసిన విషయం. నిర్ణయ మొచ్చినపుడు తెలిసికోవలసిందే కాని, ఈలోగా తేలేదికాదు ఇది. 'స్థానికమంత్రుల' అంటున్నాము; నెల్లూరు జిల్లాకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఇద్దరుమంత్రుల మాటకు విలువిస్తారో, లేక ఒక్కరి మాటే తీసుకుంటారోననేదికూడా తేలవలసిన సంగతే. నాయుడుగారు ఇప్పుడు టెక్నికల్‌గా పరాయి జిల్లావారు కావచ్చు కాని; ఇక్కడ నాయుడుగారి బలగము, బలము అట్లానేవుంది. అందువల్ల అభ్యర్థి నిర్ణయంలో ముఖ్యమంత్రిగారు నాయుడుగారి మాటను త్రోసివేసే వీలుండ

—కొరవ 6 వ పేజీలో



"ముఖ్యమంత్రిమాటే నామాట" అనబోతారు సంజీవరెడ్డి!

వేచిచూడండి

బాంబే డైయింగ్ మిల్సు
ప్రదర్శనశాల
నెల్లూరు పట్టణమునకు
ఒక ఆభరణమువంటిది.

నెల్లూరుజిల్లా పౌరులకు విజ్ఞప్తి

ద్వారక

(చంద్రభవన్ ప్రక్కన)
మఫత్‌లాల్ గ్రూపు ఆఫ్ మిల్సు.
ట్రంకురోడ్డు :: నెల్లూరు.

కాన్వెంటురకాలు అన్నిస్కూళ్లకు సంబంధించినవి మావద్దవున్నవి.

టెరికాటన్ షర్టింగ్సు. టెరిన్ సూటింగ్సు.
న్యూ డిజైన్ల సారీస్.

అనేకరకములు క్రొత్తక్రొత్తగా ఉత్సాహకరమైనరకములు వచ్చియున్నవి.
తప్పక దయచేయండి.

